





సోమవారం 16-3-2026 పేజీ :12


## ఆదివాసీ సంస్కృతి

# దేశానికే గర్వకారణం

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- జిల్లాలో ఘనంగా గోండీ ధర్మ గురువు హీరాసుక్కా బాబా జయంతి ఉత్సవాలు



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 15, (ప్రజా జ్యోతి):** ఆదివాసీల ఆరాధ్య దైవం, గోండీ ధర్మగురువు హీరాసు క్కా బాబా జయంతి సంద ర్భంగా ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ సమీపంలో నిర్వహించిన కా ర్యక్రమంలో జిల్లా కలెక్టర్ రా జర్షి షా ముఖ్య అతిథిగా పా ల్గొన్నారు.ముందుగా హిరాసుక్కా చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు దేశానికే గర్వ కారణమని కొనియాడారు. హీరాసుక్కా జయంతి సందర్భం గా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆనంద దాయకమ ని పేర్కొంటూ, ఉత్సవాల నిర్వాహణకు ప్రభుత్వం రూ.4 లక్షల ఆర్థిక సాయం అందజేసిందన్నారు.ఈ పూజా కార్యక్ర మాల్లో పాల్గొనడం ద్వారా ఆదివాసీల 'పేన్', 'వేన్' (పూర్వీ కుల ఆరాధన) విశిష్టతను తెలుసుకునే అవకాశం లభిం చిందన్నారు. ప్రకృతిని దైవం గా భావించే ఆదివాసీల జీవన విధానం ఎంతో గొప్పదని చె ప్పారు. జల్, జంగల్, జమీన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఆదివాసీ యువత విద్యపై దృ ష్టి సారించాలని సూచిస్తూ, ప్రస్తుతం ఆదివాసీ విద్యార్థు లు ఎంబీబీఎస్, ఐఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో సీట్లు సా ధించడం శుభ పరిణామమ న్నారు. రిటైర్డ్ డీఎస్పీలు, ఎం ఆర్ ఓలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవా లని ఆకాంక్షించారు. అనంత రం ఆదివాసి సాంప్రదాయా నృత్యంలో కలెక్టర్ పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రె సిడెంట్ దుర్వా నగేశ్, సిడాం రాంకిషన్, ఆదివాసీ నాయకు లు, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ సదర్మాట్ పై అసెంబ్లీలో చర్చించాలి

- పాత తాలూకాకు రెండు పంటలకు సమృద్ధిగా నీరు
- ప్రత్యేక 7 కిలోమీటర్ల కెనాల్ ఏర్పాటు
- తలాపున ఉన్న సదర్ మాట్ నిర్మాణం పక్క నియోజకవర్గానికి తరలించిన వైనం
- ఎమ్మెల్యే బొజ్జపటేల్ను కోరుతున్న రైతాంగం

08

## దోపిడీ కి పాల్పడిన ఇద్దరి నిం దితులు పై కేసు నమోదు, అరెస్ట్, రిమాండ్

- దాడికి పాల్పడి రూ 1200 డ బ్బు దోపిడీ చేసిన నిందితులు
- తిరుపెల్లి లో ఘటన, టూ టౌ న్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు
- సెల్ఫోన్, రూ 500 నగదు స్వాధీనం
- ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు




06

# మనలోని అహంకారం, ద్వేషం, లోభం వంటి ప్రతికూల భావనలు అంతమయ్యే కాలమే పరాభవ నామ సంవత్సరం

- శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో జిల్లా సాహితీ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం



**మంచిర్యాల, 15, మార్చి ( ప్రజా జ్యోతి ):** శ్రీ పరాభవ నామ ఉగాదికి స్వాగతం పలుకుతూ మంచిర్యాల జిల్లా సాహితీ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం కవి సమ్మేళనంను నిర్వహించారు. మంచిర్యాల పట్టణంలోని గర్మిళ్ల ఓవర్ బ్రిడ్జి సమీపంలో ఉన్న శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా సాహితీ సమితి సంస్థ అధ్యక్షులు శ్రీ దండనాయకుల రామన్ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త, సమాజ సేవకులు శ్రీ చందూరి మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో స్థానిక, స్థానికేతర కవులు పాల్గొని పద్యాలు, వచనాలు, గేయాల ద్వారా శ్రీ పరాభవ నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి చందూరి మహేందర్ మాట్లాడుతూ "పరాభవం" అనే పదానికి ప్రత్యేకమైన అర్థం ఉందన్నారు. "పర" అంటే బయట, "అభవ" అంటే లయం లేదా అంతం అని తెలిపారు. మనలోని అహంకారం, ద్వేషం, లోభం వంటి ప్రతికూల భావనలు అంతమయ్యే కాలమే పరాభవ నామ సంవత్సరం అని వివరించారు. ఇది ఓటమి సంవత్సరం కాదని, స్వీయ మార్పు మరియు ఆత్మపరిశీలన చేసుకునే కాలమని తెలిపారు. బలహీనతలపై విజయం సాధించే సంవత్సరంగా దీన్ని భావించాలని అన్నారు. ఉగాది అంటే 'యుగాది' అని, సృష్టి ఆరంభాన్ని సూచించే పర్వదినమని చెప్పారు. బ్రహ్మదేవుడు సృష్టిని ఈ రోజే ప్రారంభించాడని, వేదాలను అపహరించిన సోమకాసురుడిని సంహరించి తిరిగి వేదాలను ప్రారంభించిన రోజుగా పురాణాల్లో పేర్కొన్నారని వివరించారు. ప్రపంచ శాంతిని ఆకాంక్షిస్తూ మానవ సేవే మాధవ సేవ అనే భావనతో అందరూ పరస్పరం సహాయ సహకారాలు అందించుకోవాలని సూచించారు. స్వార్థ ప్రయోజనాల కోసం హింసాత్మక ఆలోచనలు, దాడులు మానుకుని ప్రపంచ శాంతి, పర్యావరణం, ప్రకృతి వనరులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవులను సమితి తరపున ఉగాది పురస్కారాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షురాలు సుబ్బాయమ్మ, మహిళా కార్యదర్శి అడ్డగూరి శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్, బెల్లాల సుగుణాకర్, పెంచాల శ్రీనివాస్, ఘనపురం సంతోష్, భూపతి సంతోష్, సభా సమన్వయకర్త నోముల చంద్రశేఖర్, బ్రహ్మయ్యాచార్య తదితర కవులు పాల్గొన్నారు. చివరగా పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను పరస్పరం తెలుపుకుంటూ కార్యక్రమం వందన సమర్పణతో ముగించారు.



## పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి.సర్పంచ్ సుష్మా భూమేష్

**జన్నారం,మార్చ్15(ప్రజాజ్యోతి):** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజులు కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున పొనకల్ గ్రామపంచాయతీ నందు పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందిని ఘనంగా సన్మానించారు. గ్లూకోస్ డి వాటర్ బాటిల్లు, టోపీలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య సిబ్బంది ఎంతో శ్రమిస్తారని, ఉదయాన్నే లేచి రోడ్లు ఊడవడం,చెత్త సేకరించడం,వ్యాధులు ప్రబలకుండా క్లోరినేషన్ చేయడం వారి పనితనానికి నిదర్శనమని అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాహుల్ గుప్తా, ఉప సర్పంచ్ అప్పాల జలపతి, వార్డు సభ్యులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## కొమ్ముగూడాలో ఘనంగా వివాహ వేడుక

ముఖ్య అతిథిగా పాల్గొన్న అప సర్పంచ్



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 15 ప్రజా జ్యోతి :** గ్రామానికి చెందిన గడి గోపాల్విజయ దంపతుల కుమార్తె వివాహం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూసి భీమేష్, ఉప సర్పంచ్ మారిశెట్టి ప్రేమ్సాగర్, కో–ఆప్షన్ సభ్యుడు ఎస్కే అన్నీఫ్, కొయ్యాల సుధాకర్, బోడ మహేష్, కే గణేష్, దుర్గం సదాశివులు తదితరులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు వివాహ వేడుకను సాంప్రదాయబద్ధంగా నిర్వహించగా, హాజరైన అతిథులు వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు

# రంజాన్ పర్వదినం ముస్లీం సోదర సోదరీమణులందరికీ ఆనందం, శాంతి, సౌభ్రాతృత్వాన్ని తీసుకురావాలి

- మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు



**మంచిర్యాల, 15, మార్చి (ప్రజా జ్యోతి):** రంజాన్ పర్వదినం ముస్లీం సోదర సోదరీమణులందరికీ ఆనందం, శాంతి, సౌభ్రాతృత్వాన్ని తీసుకురావాలని మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా కీ.శే. శ్రీ కొక్కిరాల రఘుపతి రావు గారి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసం వద్ద ముస్లీం సోదరీమణులకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేఖ ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ రంజాన్ పండుగ ముస్లీం సమాజంలో ఐక్యత, సేవా భావం, సోదరభావాన్ని పెంపొందించే పర్వదినమని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ పరస్పరం ప్రేమాభిమానాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్యమహేష్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేయండి




**జన్నారం,మార్చ్15(ప్రజాజ్యోతి):** కులం పేరుతో దూషించడమే కాకుండా తనపై దాడి చేసి గాయపరిచిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి తన కుటుంబానికి భద్రత కల్పించాలని మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన నస్పూరి మోసి పోలీసులను కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కుటుంబసభ్యులతో కలిసి మాట్లాడారు.గత నెల ఫిబ్రవరి 16న రాత్రి రేండ్లగూడ గ్రామానికి చెందిన అల్లం రవి,ఆయన సోదరునితో కలిసి తన ఇంటికి వచ్చి దాడి తనపై దాడి చేశారని,నానా బూతులు తిట్టారని మరుసటి రోజు జన్నారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని, అల్లం రవిపై కేసు నమోదు చేసినప్పటికి నెల రోజులు గడిచిన అరెస్ట్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వల్ల తన కుటుంబానికి ప్రాణ భయం ఉందని ఇప్పటికైన పోలీసులు తన పై దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేయాలని కోరారు.ఈ సమావేశంలో మోసి భార్య,పిల్లలు కూతురు కుమారుడు,తల్లి పాల్గొన్నారు.

## విద్యార్థులకు అడవుల పై అవగాహన

**జన్నారం,మార్చ్15(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం కలమడుగు వివేకానంద పాఠశాల విద్యార్థులకు అటవీశాఖ అధికారులు అడవులపై అవగాహన కల్పించారు. వన దర్శిని కార్యక్రమంలో భాగంగా ఇందన పల్లి రేంజ్ పరిధిలో విద్యార్థులు పర్యటించగా అడవుల ప్రాముఖ్యత వాటి రక్షణ వాటి ఉపయోగం వీటితోపాటుగా వన్యప్రాణుల రక్షణను మన బాధ్యత వంటి విషయాలను వివరించారు అడవుల రక్షణ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు . ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి హనుమంతరావు , పాఠశాల కరస్పాండెంట్ సతీష్ గౌడ్ , ఇన్చార్జి తిరుపతి, మహేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఈపీ ఆపరేటర్, జిమ్ యజమాని జె. మురహరికి ఘన సన్మానం

**మంచిర్యాల, 15, మార్చి (ప్రజా జ్యోతి):** సింగరేణిలో 35 సంవత్సరాల పాటు సేవలందించి ఇటీవల పదవీ విరమణ పొందిన సీనియర్ ఈపీ ఆపరేటర్ జె. మురహరిని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అమ్మ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో సంఘం నాయకులు పూల బొకే అందజేసి శాలువాతో ఆత్మీయంగా సత్కరించారు. బెల్లంపల్లి ఏరియా గోలేటి ఖైరీగూడ ఓపెన్‌కాస్ట్‌లో సీనియర్ ఈపీ ఆపరేటర్‌గా పనిచేసిన జె. మురహరి సేవలను పలువురు కొనియాడారు. స్నేహశీలి, మృదుస్వభావి అయిన ఆయన కార్మిక సంఘం నాయకుడిగా కూడా సేవలందించారని తెలిపారు. బెల్లంపల్లి ప్రాంతంలో స్వంతంగా జిమ్‌ను ఏర్పాటు చేసి కార్మికులు, రైతులు, విద్యార్థులు, మేధావులు మరియు మహిళలకు ఫిట్‌నెస్, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ సేవలందించడం అభినందనీయమన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అమ్మ గార్డెన్ రోడ్ నంబర్-1లో అన్ని వర్గాల ప్రజల సౌకర్యార్థం జిమ్‌ను ఏర్పాటు చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. జె. మురహరి కుటుంబ సభ్యులను ఆ భగవంతుడు ఎల్లప్పుడూ ఆశీర్వదించాలని



కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, ఉపాధ్యక్షుడు ఏ. గంగయ్యతో పాటు విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు నిచ్చకోళ్ల అంజయ్య, రమేష్ (ఎస్&పీసీ రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్), ఆర్. రామ్‌లాల్, కస్తూరి సూర్యం, కోడూరి శంకర్, ముత్యాల రాజమల్లు, పులి కృష్ణ, ఏల్పుల ప్రభాకర్, ఏ. శంకరయ్య, ముత్తె బానయ్య, దుర్గం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# రాముని చెరువు నస్పూర్ చెరువుల పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేయడం పట్ల హర్షం

**మంచిర్యాల, 15, మార్చి ( ప్రజా జ్యోతి ):** రాముని చెరువు వాకర్స్ సభ్యులు, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు మరియు సీనియర్ సిటిజన్స్ చేసిన విజ్ఞప్తి మేరకు రాముని చెరువు నస్పూర్ చెరువుల పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్యమహేష్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, వాకర్స్ సభ్యులు, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వాకర్స్ సభ్యులు మాట్లాడుతూ, రాముని చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేయడం పట్ల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయాన్ని రాముని చెరువు వాకర్ సభ్యుడు గజెల్లి వెంకటయ్య తెలిపారు.

# వ్యాపారానికి గృహ గ్యాస్ వినియోగిస్తే చట్టపరమైన చర్యలు కలెక్టర్ కె. హరిత

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 15 ప్రజా జ్యోతి :** జిల్లా కేంద్రం, ఆదివారం: గృహ అవసరాలకు కేటాయించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. హరిత హెచ్చరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మి, కాగజ్ నగర్ డీఎస్పీ వహీదుద్దీన్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వ్యాపార అవసరాలకు వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని, అలాంటి ఘటనలు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయంలో జిల్లా రెవెన్యూ, పౌరసరఫరాలు, మున్సిపల్ శాఖల అధికారులు జిల్లావ్యాప్తంగా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో ఎల్పీజీ, పెట్రోల్ కొరత లేదని పేర్కొన్నారు. ఎల్పీజీ గోదాములు, పెట్రోల్ బంకుల వద్ద నిల్వల వివరాలను పట్టిక రూపంలో స్పష్టంగా



ప్రదర్శించాలని ఆదేశించారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోజుకు సుమారు రెండు వేల బుకింగ్‌ల మేరకు సిలిండర్లను వినియోగదారులకు అందిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు, పంపిణీ వివరాలతో నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలు, వసతి గృహాలు, గురుకులాల అవసరాలకు తగినంత సిలిండర్లను అందించాలన్నారు. హోటళ్లు, రెస్టారెంట్లు, వీధి వ్యాపారులు ఎట్టి పరిస్థితుల్లోనూ డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపార అవసరాలకు వినియోగించరాదని స్పష్టం చేశారు. అలాగే పెట్రోల్ బంకుల్లో పెట్రోల్‌ను ప్లాస్టిక్ క్యాన్లలో పోయరాదని సూచించారు.

కాన్షీరాం ఆశయాలతో బహుజన్ సమాజ్ పార్టీ ముందుకు సాగుతుంది

# బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మన్యవర్ కాన్షీరాం జయంతి



**మంచిర్యాల, 15, మార్చి (ప్రజా జ్యోతి):** బహుజన మహానేత మన్యవర్ కాన్షీరాం ఆశయాలను కొనసాగిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ ముందుకు సాగుతుందని పార్టీ నాయకులు కొనియాడారు. బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మన్యవర్ కాన్షీరాం 92వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహం వద్ద కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రసాయన శాస్త్రజ్ఞుడిగా తన జీవితాన్ని ప్రారంభించిన కాన్షీరాం తరువాత రాజకీయ శాస్త్రజ్ఞుడిగా మారి బహుజనులకు రాజకీయ అధికారం సాధించాలనే లక్ష్యంతో పోరాటం చేశారని కొనియాడారు. బహుజన సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దిశగా బహుజన్ సమాజ్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాదాసి రవీందర్, జిల్లా ఇంచార్జీలు దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు బోయిన్పల్లి సంతోష్ కుమార్, జిల్లా ఈసీ మెంబర్ సెట్టి ప్రవలిక, జిల్లా నాయకులు కుమ్మరి కృష్ణ చైతన్య, కన్నం రవి, గోలేటి నారాయణ, సుగుర్తపల్లి అశోక్, ఎండీ షఫీ, గజ్జి వినయ్, నాగుల అనిల్, బాంసేఫ్ జిల్లా కన్వీనర్ సెట్టి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెండరలో జీపీ వర్కర్స్‌కు ఘన సత్కారం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 15 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం బెండర పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న వర్కర్స్ ఎండలో, వానలో నిరంతరం చెత్త, వ్యర్థాలను తొలగిస్తూ గ్రామానికి పరిశుభ్రతను అందిస్తున్నారని అధికారులు తెలిపారు. పాలక వర్గం లేదా ఇతర అధికారులు వచ్చిన రాకున్నా, గ్రామంలో పరిశుభ్రత పనులను నిరంతరం నిర్వర్తిస్తున్న వారిపై ప్రత్యేక గౌరవం తెలుపుతూ జీపీ వర్కర్స్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజలు యువకులు తదితరులు ఉన్నారు



# జిల్లాలో చెరువుల పునరుజ్జీవ పనులు ప్రారంభం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మార్చి 15 (ప్రజా జ్యోతి):** జిల్లాలో చెరువులకు పూర్వ వైభవం తీసుకువచ్చే లక్ష్యంతో చెరువుల పునరుజ్జీవ పనులు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆదివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాముని చెరువు మరియు నస్పూర్ మండల కేంద్రంలోని చెరువుల పునరుజ్జీవ పనులకు మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్యలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అమృత్ 2.0 పథకం కింద మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాముని చెరువు మరియు నస్పూర్ మండల కేంద్రంలోని చెరువుల పునరుజ్జీవ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. చెరువుల్లో నీటి నిల్వలు పెరిగేలా, పూర్వ వైభవం తిరిగి వచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగంగా పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు



సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, కనీస మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలను భాగస్వాములను చేయాలని ఆయన సూచించారు .ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కోరికలు నెరవేరుస్తున్న కోరెగట్టు అంజన్న స్వామి





**దేవాలయం దినదినాభివృద్ధి చెందాలని భక్తుల ఆకాంక్ష**

**మంచిర్యాల, 15, మార్చి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల నుంచి బెల్లంపల్లి వెళ్లే జాతీయ రహదారి పక్కన, మేడారం నార్లపూర్ గ్రామానికి సమీపంలో అందుగులపేట వద్ద ఉన్న కోరెగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం భక్తుల విశ్వాసానికి కేంద్రంగా నిలుస్తోంది. ఈ ఆలయంలో కొలువై ఉన్న అంజన్న స్వామి భక్తుల కోరికలను నెరవేర్చుతున్నాడని స్థానికులు విశ్వాసంతో చెబుతున్నారు. విశాలమైన స్థలంలో కోరె వంశీయులు కొన్ని సంవత్సరాల క్రితం ఈ ఆలయాన్ని ప్రతిష్టించారు. " ప్రజా జ్యోతి " ఈ ఆలయాన్ని సందర్శించి వివరాలను తెలుసుకున్నారు. ఈ ఆలయ ప్రధాన పూజారి అశోక్ శర్మ మాట్లాడుతూ, గతంలో ఇక్కడ ఒక నిమ్మచెట్టు ఉండేదని, దాని కింద ఆంజనేయ స్వామి విగ్రహం ఉండేదని తెలిపారు. ఆ సమయంలో స్వామిని దర్శించుకున్న తర్వాత ఈ ప్రాంతానికి తరచూ రావాలని తనకు కోరిక కలిగిందని, అప్పటి నుంచి ప్రతి మంగళవారం, శనివారం స్వామివారికి పూజలు చేస్తూ వస్తున్నానని చెప్పారు. ఈ స్థల యజమానులు కోరె గోపాల్, కోరె భాస్కర్ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఆలయంలో సంతాన నాగ దేవత, శివ పంచాయతి దేవతలు, నవగ్రహ దేవతలను కూడా ప్రతిష్టించామన్నారు. అప్పటి నుంచి భక్తుల రాక రోజురోజుకు పెరుగుతోందని తెలిపారు.ప్రతి నెల చివరి మంగళవారం నిత్య అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సంతానం లేని దంపతులు, తమ మనసులో కోరికలతో లేదా ఇతర సమస్యలతో వచ్చిన భక్తుల విన్నపాలను అంజన్న స్వామి కృపతో నెరవేర్చుతున్నాడని భక్తులు విశ్వసిస్తున్నారని చెప్పారు. మహారాష్ట్రతో పాటు తెలంగాణలోని వరంగల్ తదితర దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలు చేస్తున్నారని తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం వారికి ఉండే విధంగా సెటిల్ ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని కూడా దాతల సహకారంతో చేపడుతున్నట్లు ఆలయ నిర్వాహకులు వెల్లడించారు. ఈ దేవాలయం మరింత అభివృద్ధి చెందాలని, భక్తుల కోరికలు అన్నీ నెరవేరాలని ఆంజనేయ స్వామి కరుణ కటాక్షం, దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నామని ఆలయ ప్రధాన పూజారి అశోక్ శర్మ తెలిపారు

# పెళ్లి వేడుకలో బోథ్ ఎమ్మెల్యే – అనిల్ జాదవ్

**నేరడిగొండ మార్చి 15(ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలంలోని దర్భ గ్రామానికి చెందిన బదుకు అశోక్ వివాహానికి హాజరై నూతన వదు వరులని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వీరితో పాటు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.





# గర్మిళ్ల ఫ్లైఓవర్‌బెల్లంపల్లి చౌరస్తా రోడ్డు వైడెనింగ్ పనులు వేగవంతం

**మంచిర్యాల, 15, మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని గర్మిళ్ల ఫ్లైఓవర్ నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు చేపట్టిన రోడ్డు వెడల్పు పనులు చకచకా కొనసాగుతున్నాయి. శనివారం సాయంత్రం ప్రారంభమైన పనులు రాత్రి వేళల్లో కూడా కొనసాగగా, ఆదివారం రోజున కూడా కొనసాగుతున్నాయి. ఈ ప్రాంతంలో దుకాణాలు అధికంగా ఉండటంతో పనుల వేగంలో కొంత ఆలస్యం చోటు చేసుకుంటున్నప్పటికీ సంబంధిత అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది బుల్డోజర్ల సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న స్థలాన్ని, అక్కడి నాళాలను తొలగిస్తూ పనులను కొనసాగిస్తున్నారు. పనుల సందర్భంగా గోదావరి నీటి సరఫరాకు సంబంధించిన పైప్‌లైన్ దెబ్బతిన్నట్లు స్థానికులు తెలిపారు. పండుగ సమయం కావడంతో తాగునీటి సరఫరా అంతరాయం కలగకుండా వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టి నీటి సరఫరాను కొనసాగించాలని స్థానిక ప్రజలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను కోరుతున్నారు. దాదాపు కిలోమీటర్ మేర రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్న నేపథ్యంలో ఈ మార్గంలో వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. కార్లు, ద్విచక్ర వాహనాలు లోనికి రాకుండా రాళ్లను అడ్డుగా ఉంచి భద్రతా చర్యలు తీసుకుంటూ పనులను కొనసాగిస్తున్నారు. రోడ్డు వైడెనింగ్ పనులను త్వరగా పూర్తిచేసి తమ వ్యాపార కార్యకలాపాలు అంతరాయం కలగకుండా చూడాలని స్థానిక వ్యాపారులు అధికారులను కోరుతున్నారు.

# ఉప్రే అశోక్ కుటుంబాన్ని పరామర్శించిన సుగుణక్క

**కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు: సుగుణక్క**

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 15 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం దొడ్డిగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్రే అశోక్ శనివారం అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలిసిన వెంటనే కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ ఉప్రే అశోక్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేసిన నాయకుడని పేర్కొన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. సుగుణక్క వెంట వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నూలే నారాయణ, దొడ్డిగూడ ఉపసర్పంచ్ బీంరావ్, మాజీ సర్పంచ్ కొట్నాక దేవు రావు, దయానంద్, మల్లయ్య, వాడే పోసట్, వాడే నాందేవ్, పేంటు, సిడం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# ఐఎఫ్ టీయు ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ లో పోస్టర్లు విడుదల



**అసిఫాబాద్ టౌన్ మార్చ్ 15 ప్రజా జ్యోతి :** కేంద్రం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జనకాపూర్ లో పోస్టర్లు విడుదల చేశారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి చాంద్ పాషా చెప్పారు, ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లను ఏప్రిల్ 1 నుండి అమలు చేయాలని గెజిట్ చేసింది. కార్మికులు దీన్ని వ్యతిరేకించి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కార్పొరేట్లకు మేలు చేసే విధంగా, కార్మిక సంఘాల చర్చ లేకుండా కోడ్లను అమలు చేయడం తగదు అని పాషా అన్నారు. కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు నేతలు వీరన్న, జాడి తిరుపతి, అఖిల్, పిడిఎసు జిల్లా కార్యదర్శి జగజంపుల తిరుపతి, మండల కార్యదర్శులు సమీర్, తరుణ్, కార్మికులు బాబా, రాజన్న పాల్గొన్నారు.

# దావత్-ఏ-ఇఫ్తార్ విందులు సోదరభావాన్ని పెంపొందిస్తాయి





**రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు**

**పాల్గొన్న ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 15, మార్చి (ప్రజా జ్యోతి):** దావత్-ఏ-ఇఫ్తార్ విందులు సమాజంలో సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తాయని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం సోదర సోదరీమణులకు ఆదివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాయ్స్ హై స్కూల్ మైదానంలో దావత్-ఏ-ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు హాజరై ముస్లిం సోదర సోదరీమణులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నెల రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టి సమాజంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థనలు చేస్తారని అన్నారు. ఉపవాస దీక్ష ద్వారా ఆత్మశుద్ధి, నియమ నిష్ఠలు పెంపొందడంతో పాటు అనేక సత్ ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. రంజాన్ మాసం శాంతి, సహనం, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపా రు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు దావత్-ఏ-ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేస్తూ వారి ఆనందంలో భాగస్వామ్యం అవుతోందన్నారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో, మత సామరస్యంతో జీవించడం సమాజాభివృద్ధికి అవసరమన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలను స్థానిక ముస్లిం మత పెద్దలు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేటర్లు, అధికారులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యాయామం ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలి

**మంచిర్యాల, 15, మార్చి (ప్రజా జ్యోతి):** వ్యాయామం, శారీరక శ్రమ ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంచిర్యాల పట్టణంలోని శ్రీ ఉషోదయ పాఠశాల మైదానంలో ఆదిలాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులకు ఆదివారం నిర్వహించిన క్రీడా పోటీల ఫైనల్ మ్యాచ్‌లకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులకు పని ఒత్తిడి అధికంగా ఉండడంతో కొన్నిసార్లు నిర్ణీత పని వేళలను మించి విధులు నిర్వహించాల్సి వస్తుందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల ఉద్యోగులకు పని ఒత్తిడినుంచి ఉపశమనం లభిస్తుందన్నారు. వ్యాయామం, యోగ, క్రీడలు ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలని సూచించారు. కార్యాలయాలలో ఎక్కువసేపు శారీరక శ్రమ లేకుండా పనిచేయడం వల్ల 40 సంవత్సరాల వయసుకే అనేక దీర్ఘకాలిక వ్యాధులు వస్తున్నాయన్నారు. అందుకే ఉద్యోగులు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వ్యాయామం తప్పనిసరిగా చేయాలని సూచించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.







# ఆర్టీసీ బస్సును ఢీకొన్న కారు

**మంచిర్యాలరూరల్ మార్చి15ప్రజాజ్యోతి :** మంచిర్యాల నగరంలోని గుడిపేట మెడికల్ కాలేజ్ బస్ స్టాప్ ఆవరణలో ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వెనుక వైపు నుంచి వేగంగా వస్తున్న కారు ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో కారు తీవ్రంగా దెబ్బతింది. అయితే అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎవరికి ప్రాణహాని జరగకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ డిపో1కు చెందిన ఆర్టీసీ బస్సు ప్రయాణికులను బస్ స్టాప్ వద్ద దించేందుకు ఆగింది. ఆ సమయంలో బస్సులో దాదాపు 42 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. బస్ స్టాప్ కావడంతో కొంతమంది ప్రయాణికులు దిగుతున్న సమయంలోనే వెనుక వైపు నుంచి వస్తున్న కారు బస్సును ఢీకొట్టింది. కారు డ్రైవర్ కొంత ఏమరపాటుతో ఉండటం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. బస్సు ఆగి ఉన్న సమయంలోనే కారు వెనుక భాగంలో బలంగా ఢీకొట్టడంతో కారు ముందుభాగం పూర్తిగా దెబ్బతిని నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న ప్రయాణికులు, బస్సు డ్రైవర్, అలాగే కారులో ప్రయాణిస్తున్న వారు అందరూ సురక్షితంగా బయటపడినట్లు పోలీసులు తెలిపారు. ఎవరికీ గాయాలు కాకపోవడం వల్ల అక్కడ ఉన్నవారు ఊపిరిపీల్చుకున్నారు. అయితే కారు కొంతమేర నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు మరియు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కొంతసేపు అక్కడ ట్రాఫిక్ అంతరాయం కలిగినా తర్వాత పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి పూర్తి వివరాలపై దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. రోడ్లపై వాహనాలు నడిపేటప్పుడు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా బస్ స్టాప్ ప్రాంతాల్లో వేగాన్ని నియంత్రించుకోవాలని పోలీసులు సూచించారు.

# ప్రజా పాలనప్రగతి కార్యక్రమంలో భాగంగా కార్మికులకు సన్మానం

**కెరమెరి మార్చ్ 15 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం అగర్వాడ గ్రామపంచాయతీ గ్రామము లోని సర్పంచ్ వాడుగురే రోజా ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులను శాలువాలతో సన్మానించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో వారికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ రోజా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. పారిశుద్ధ్య పరిరక్షణలో వారు విశేషంగా కృషి చేస్తున్నారని పేర్కొంటూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చంద్రకళ, ఖదర్, అనుమంతు, తిరుపతి పాల్గొన్నారు.



# అక్రమానికి గుర్రై కొలిక్కి వచ్చిన ప్రభుత్వ భూములు స్వాధీనపరచుకోర?





**స్థానిక నాయకత్వ లోపం అధికారుల నిర్లక్ష్యం అంటున్నా ప్రజావిమర్శ**

**ఖానాపూర్ మార్చి 15( ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణంలో కోట్లాది రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములు కొందరు అక్రమ దారులు స్వాధీనం చేసుకున్న వాటి ని వివిధ కోర్టుల పరిధిలో ప్రభుత్వ పరం అయినా స్వాధీనం చేసుకోవడంలో స్థానిక రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శ ఉంది పట్టణంలోని శాంతినగర్ (తిమ్మాపూర్ )లో గల విలువైన పాత దావఖాన భూమి గత దశాబ్ద కాలంగా అక్రమ దారు కోర్టులో నడిచి గత 5ఏళ్ళ క్రితమేకోర్టు తీర్పు ప్రభుత్వానికి వచ్చి దాని స్థానిక వి డి సి సభ్యులు పలుమార్లు రెవెన్యూ మున్సిపల్ కార్యాలయాల్లో పత్రాలు సమర్పించడం మేరకు ఇది ఖానాపూర్ మున్సిపల్ ప్రభుత్వ భూమిని కొన్నాళ్లు బోర్డు పెట్టి. తిరిగి చూడకపోవడంతో ఆ బోర్డు కాస్త మాయమైంది ప్రస్తుతం ఆ భూమి ప్రభుత్వాన్నిదా ప్రైవేట్ వ్యక్తులదా?కోర్టు చిక్కుల్లో ఉందా అన్న మీ మాంసం నెలకొంది అదేవిధంగా గత ఐదు శతాబ్దాల క్రితం కడం కు చెందిన ప్రముఖ నేత కీర్తిశేషులు గడ్డం(కడెం) నారాయణరెడ్డి పెద్దగిరిని పేరుగల ప్రభుత్వ భూమి సుమారు మూడు ఎకరాల వరకు ఇది ప్రభుత్వ భూమి అని రెవెన్యూ అధికారులు గోడకు రాయించి పెట్టిన స్వాధీనం చేసుకోకపోవడంతో అది పెచ్చులూడి ప్రస్తుతం ఆ భూమి ఎవరిది ప్రభుత్వాన్నిదా లేక ప్రైవేట్ వ్యక్తులు ఇంకా కోర్టులో కొట్లాడుతున్నారా?అన్నది తెలియటం లేదు అదేవిధంగా విద్యానగర్లో మెయిన్ రోడ్ లో కూడా గత వందల సంవత్సరాల క్రితం నుంచి సదర్ మాట్ కార్యాలయం గా పేరున్న కోట్లాది రూపాయల స్థలం మధ్య శిథిలమై కూల్చివేసిన పిదప కార్యాలయం నిర్మించేందుకు ప్రభుత్వపరంగా టెండర్లు పూర్తయి పనులు ప్రారంభించే సమయంలో కొందరు అక్రమ దారులు ఈ భూమి తనది అంటూ కోర్టుకెళ్లి స్టే తేవడంతో అర్ధాంతరంగా పని నిలిచి చిపోయి వెక్కిరిస్తోంది అదేవిధంగా గతంలో ఫారెస్ట్ అసోసియేషన్ కాంట్రాక్టర్లు వీడిసికి ఇచ్చిన రెండు ఎకరాల భూమి సైతం కోర్టు కేసుల్లో ఉండిపోయి ఒకసారి ప్రభుత్వ భూమి అంటూ ఒకసారి తమదేనంటూ సదరు ఓ కాంట్రాక్టర్ తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకొని ఉన్న ఆ భూమిని కూడా రెవెన్యూ శాఖ అధికారులు గానీ మున్సిపల్ శాఖ అధికారులు గానీ పట్టించుకోకుండా పెండింగ్లో ఉంచారు అన్న విమర్శ ఉంది స్థానిక ప్రజాప్రతినిధుల వివిధ పార్టీల నాయకుల, మండల రెవెన్యూ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యాల వల్ల ఎటు తేలక వృధాగా ఆ భూములు ఉండిపోయాయని పట్టణవాసులు విమర్శిస్తున్నారు

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇప్పటికి పట్టణంలో లేదు స్థలం లేదన్న సాకు మరి అక్రమ స్థలాలు సక్రమయ్యేది ఎన్నడు?**

నాలుగు దశాబ్దాలుగా ఖానాపూర్ నియోజకవర్గ ప్రధాన మండల కేంద్రమైన ఖానాపూర్ లో ఇప్పటికీ డిగ్రీ కళాశాల లేకపోవడం సిగ్గుచేటు ఎందరో ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు ఈ ప్రాంతం పై పట్టున్న ఎంపీలు ప్రాతినిధ్యం వహించిన, ఖానాపూర్ మండలానికి చెందిన అతిరథ మహారత పలు పార్టీల నాయకులు ఉన్నత పదవులు పొందిన కనీసం డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయని దుస్థితి ఈ మండలానికి ఉంది, ప్రతి ఎమ్మెల్యే ఎన్నికల్లో డిగ్రీ కళాశాల ఫైర్ స్టేషన్ పేరు ఎత్తడం గెలిచాక స్థానిక నాయకులు ఊసే త్తకపోవడంతో ప్రజా ప్రతినిధులు పట్టింపు లేకపోవడం ఈ దుర్భర పరిస్థితికి కారణమైంది ఇటీవల స్థానిక ఎమ్మెల్యే డిగ్రీ కళాశాల సాంక్షన్ చేశామని ప్రకటించిన స్థలం లేక ఆగిపోయింది అన్న కారణం చూపుతున్నారు డిగ్రీ కళాశాలకు కావాల్సింది ఒక ఎకరం భూమి గతంలోనే సుభాష్ నగర్ గాంధీనగర్ తర్లపాడు రోడ్డు కు చెందిన పెద్దగిరిని ప్రభుత్వ స్థలం అని బోర్డు తొలగించిన దాన్ని స్వాధీనం చేసుకోవడంలో స్థానిక నాయకత్వ అధికారుల గ నిర్లక్ష్యం వల్ల డిగ్రీ కళాశాల అక్కడ నిర్మించలేకపోయారని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా శాంతినగర్ నడిబొడ్డులో పాత దావఖాన స్థలం విద్యానగర్ ముఖ్య రహదారిలో సదర్ మార్ట్ ఇరిగేషన్ కార్యాలయ స్థలం కడెం నారాయణరెడ్డి ప్రభుత్వ పెద్దగిరిని స్థలాన్ని అధికారులు పూర్తిస్థాయిలో స్వాధీనం చేసుకొని గుడికో బడికో కేటాయించాలని పట్టణవాసులు కోరుతున్నారు దీనికి స్థానిక నాయకులు పార్టీల కతితంగా కట్టుదిట్టంగా నిస్వార్థంగా లాలూచీ పడకుండా సాధించుకోవడానికి ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణవాసులు కోరుతున్నారు. కానీ పోని వాటికి కమిటీలు ధర్నాలు రాస్తారోకోలు చేయడం పరిపాటైన శాశ్వత పనిని పట్టించుకోవడంలో స్థానిక నాయకత్వం విఫలమైందని ప్రజలు విమర్శిస్తున్నారు





## మల్టీ వర్కర్లను సన్మానించిన సర్పంచులు

**నేరడిగొండ మార్చి 15( ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలంలోని వడూర్,లకంపూర్ గ్రామాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక , 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎం పి డబ్ల్యూ మల్టీ వర్కర్లను వడూర్ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్, లకంపూర్ సర్పంచ్ సెడమకి సుజాత గంగాధర్, మల్టీ వర్కర్లు గ్రామాల్లో చేస్తున్నటువంటి సేవలను గుర్తించి శాలువాల తో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ మల్టీ వర్కర్లు గ్రామాల్లో చేస్తున్నటువంటి సేవలను గుర్తు చేస్తూ గ్రామంలో గల పాఠశాలల్లో అంగన్వాడి సెంటర్లలో గ్రామ వీధుల్లో ఉన్నటువంటి చెత్తను తొలగిస్తూ,డ్రైనేజీల పూడికలను తీయడం వల్ల కలిగే ప్రయోజనాలను గుర్తు చేస్తూ మల్టీ వర్కర్ల సేవ చాలా గొప్పదని అభినందించారు.ఇందులో వడూర్ ఉప సర్పంచ్ ఎరడ్ల మమత, పంచాయతీ సెక్రటరీ సద్దాం వార్డు సభ్యులు ఉషన్న,సురేష్, నాయకులు చంద్రశేఖర్, రాములు ప్రశాంత్ లింగన్న, లకంపూర్ అంగన్వాడి మాడవి గోదావరి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## దోపిడీకి పాల్పడిన ఇద్దరి నిం దితులు పై కేసు నమోదు, అరెస్ట్, రిమాండ్

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 15, (ప్రజా జ్యోతి):** ఎ1) దండేవర్ అనికేష్ ,తండ్రి పేరు :కేశవ్, వయస్సు: 27 సంవత్సరాలు,నివాసము :మహాలక్ష్మి వాడ అదిలాబాద్. ఎ2) పిలివర్ రాజేష్ ,తండ్రి పేరు: నీలకంఠ, వయస్సు: 25 సంవత్సరాలు, నివాసము : గోటి గ్రామము, కిన్వాట్ : తా లూకా, నాందేడ్ జిల్లా.ప్రస్తుత నివాసము: మహాలక్ష్మి వాడ ఆదిలాబాద్ అనే నిందితులు దోపిడీకి పాల్పడ్డ ఇద్దరు నింది తులను అరెస్టు చేసి, రిమాం డ్ కు తరలించడం జరిగిందని ఆదిలాబాద్ టూ టౌన్ ఇన్స్పె క్టర్ కె నాగరాజు తెలియజేశా రు. ఈనెల 11న మధ్యాహ్నం స్థానిక తిరుపెల్లి ఏరియా లో కనకదుర్గ వైన్స్ సమీపంలో సోడా బండి నడుపుతున్న బా ధితుడు చిత్తల్ వార్ దీపక్ వ ద్దకు ఈ ఇద్దరు నిందితులు వ చ్చి సోడా తాగడం జరిగింద ని, డబ్బులు అడగగా నువ్వు ఎవడివి రామా ఏరియాలోకి వచ్చి వ్యాపారం చేస్తున్నావు అని బెదిరించి నీకు డబ్బులు ఇవ్వము అంటూ అతని గల్లా పెట్టే నుండి 1200 రూపాయ లను దోపిడీ చేసి అతనిపై దా డి చేసి తీసుకెళ్లడం జరిగింద ని ఆదిలాబాద్ టూ టౌన్ పో లీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయ గా, కేసును నమోదు చేసి, ద ర్యాప్తు చేపట్టిన టూ టౌన్ ఇ న్స్పెక్టర్ కె నాగరాజు ఆధ్వ ర్యంలోని బృందం ఇద్దరి నిం దితుల పై అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. రౌడీ యిజం చేస్తూ, దోపిడీలకు పా ల్పడిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, వారి పట్ల కఠినంగా వ్యవహరించ ను న్నట్లు తెలిపారు. వీరి వద్ద నుండి సెల్ ఫోన్ 500 రూ పా యలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు పీర్ సింగ్, విష్ణు ప్రకాష్, సిబ్బంది దత్తు, క్రాంతి తదితరులు పా ల్గొన్నారు.



# భవనంపై నుండి పడిన హోంగార్డు ప్రకాష్ జాదవ్ కు తీవ్ర గాయాలు

సేవా భావం చాటి తన వాహనంపై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన వైస్ చైర్మన్ ఎండి అహ్మద్

**మార్చ్15, సిర్పూర్ (టి) నియోజక వర్గం. ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జిల్లా కేంద్రం బజార్ వాడీలో అద్దె భవనంలో నివాసముంటున్న హోంగార్డు ప్రకాష్ జాదవ్ ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు రెండో అంతస్తు భవనం పై నుండి కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో అటుగా వెళ్తున్న ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్, అక్కడ గుమ్మిగూడి ఉన్న స్థానికులను గమనించి వెంటనే ఆగారు. తీవ్ర గాయాలతో ఉన్న హోంగార్డును చూసి వెంటనే తన వాహనంపై స్వయంగా ఆయనను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ పోలీసులకు సమాచారం అందించి, బాధితుడి భార్య లక్ష్మీ జాదవ్ ను ఓదార్చారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆపద సమయంలో మానవత్వంతో స్పందించి, హోంగార్డును ఆసుపత్రికి తరలించిన మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్‌ను స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు.



# ఖానాపూర్ మున్సిపాలిటీ కొలువు తీరదా?

నెల రోజులు గడుస్తున్న ప్రమాణ స్వీకారం చేయని బిజెపి,బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు

జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఎన్నికల అధికారులు గడివిస్తేనే ఎంపిక

మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ వెల్లడి

**ఖానాపూర్ మార్చ్ 15 (ప్రజాజ్యోతి ):** రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భాగంగానిర్మల్ జిల్లా ఖానాపూర్ లో సైతం మున్సిపల్ కౌన్సిలర్లకు ఎన్నికలు జరిగి నెల రోజులు గడుస్తున్న మున్సిపాలిటీ పాలకవర్గం ఇంకా కొలువు తీరలేదు పట్టణ ప్రజలు ఇచ్చిన తీర్పు ఎ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ కు చేరుకోకపోగా బిజెపి బి ఆర్ఎస్ అధికార కాంగ్రెస్ పార్టీలు ఆందోళనలో పడిపోయారు అయితే గత నెల 16న నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం తో పాటు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎంపిక కావాల్సి ఉండగా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు ఒక స్వతంత్ర కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఎమ్మెల్యేతో సహా ఐదుగురు హాజరయ్యారు అయితే మ్యాజిక్ ఫిగర్ లేకపోగా క్యాంపుకు వెళ్లిన బిజెపి టిఆర్ఎస్ కౌన్సిలర్లకు సయోధ్య కుదరక 16న ప్రమాణ స్వీకారం కానికి ఎంపికకు హాజరు కాలేకపోయారు తిరిగి మరో రోజు ఫిబ్రవరి 17న జిల్లా కలెక్టర్ గడువు విధించింది తిరిగి రెండో రోజు సైతం బి ఆర్ఎస్ బిజెపికి చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్లు తలా నలుగురు చొప్పున రాకపోవడంతో తిరిగి వాయిదా వేసినట్లు ప్రకటించిన రెండు సార్లు వాయిదా పడ్డ దరిమిలా జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారులకు అధికారం కాకుండా రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకే గడువు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటికీ ఆ గడువు ఇవ్వకపోవడంతో నెల రోజులు నేటికీ గడిచిపోయింది 12 మంది కౌన్సిలర్లు ఉన్న పట్టణంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో నలుగురు కాంగ్రెస్ నలుగురు బిజెపి నలుగురు టిఆర్ఎస్ కావడం ఇప్పటికి మూడు పార్టీల్లో ఏ రెండు పార్టీలకు సయోధ్య కుదరక చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎంపిక కొలిక్కి రాక ప్రమాణ స్వీకారం చేయకుండా ప్రజల్లో తిరగకుండా నెలరోజుపాటు కనుమరుగైన కౌన్సిలర్లను ఖానాపూర్ పట్టణ ప్రజలు విసుక్కుంటున్నారు బిజెపి బిఆర్ఎస్ కలిస్తే పీఠం అధికార పార్టీ చేతికందకుండా అడ్డుకునే అవకాశం ఉంది అయితే వీరి కలయిక జరగడం కష్టమని తిరిగి అధికార పార్టీకి చెందిన వాళ్లే చైర్మన్ వైస్ చైర్మన్గా ఎంపిక అవుతారని పట్టణంలో పుకార్లు చెలరేగుతున్నాయి బి ఆర్ఎస్ కౌన్సిలర్ నలుగురు ఇప్పటికీ పట్టణం చేరుకోకపోగా నిన్న టి రోజు బిజెపి కౌన్సిలర్లు పట్టణానికి చేరుకున్నారన్న వార్త తెలిసింది బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు రితీష్ రాథోడ్ సైతం ఈ మేరకు ఎలాంటి సమాచారాన్ని అందించకపోవడం బి ఆర్ఎస్ అసెంబ్లీ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ప్రజలు ఇచ్చిన తీర్పునే శిరసావిస్తూ ప్రతిపక్షంలో లైన పోరాడి ప్రజా సమస్యలు తీరుస్తామంటున్నట్లు తెలిసింది బిజెపి బీఆర్ఎస్ల పొత్తు కుదరకపోతేనే అధికార కాంగ్రెస్ పార్టీకి కలిసి రావడానికి ఎమ్మెల్యేబొజ్జు పటేల్ ఎక్స్ అఫీషియో ఓటు కీలకంతో మొత్తం ఐదుగురు సభ్యులు ఎంపిక జరిగి చైర్మన్ వైస్ చైర్మన్ పార్టీ ఎంపిక జరిగి అధికార కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠంపై కూర్చుంటుందన్న ధీమా కాంగ్రెస్ పార్టీతో పాటు వివిధ పట్టణ ప్రముఖులు వ్యాఖ్యానిస్తున్నారు స్థానిక ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొజ్జు పటేల్ సైతం తమ పాలకవర్గమే ఉంటుందన్న ధీమాలో ఉండడం కౌసర్ల కోసం ప్రయత్నించడం బెరసారాలు జరపకపోవడం కనిపించకపోవడంతో పటిష్టమైన నమ్మకంతో ఉన్నట్లు తెలుస్తోంది రాష్ట్ర ఎన్నికల కమిషన్ తేదీ ఇస్తే గాని 8 మంది బిజెపి టీఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేసి ఎన్నిక జరుపుతే గాని ఎవరు చైర్మన్ వైస్ చైర్మన్ అవుతారు అన్నది వేచి చూడాల్సిందేనని పరిశీలకులు భావిస్తున్నారు




## నిరుపేదకు చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 2 లక్షల ఎల్.ఓ.సి నైతం జ్యోతిక కుటుంబ సభ్యులకు అందజేసిన సిర్పూర్ (టి) శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ రావు,



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా :** సిర్పూర్ (టి) నియోజకవర్గం లోని సిర్పూర్ కాగజ్నగర్ మండలం పర్దాన్ గూడ కు చెందిన నైతం జ్యోతిక గుండె కు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ లోని ప్రఖ్యాత నిమ్స్ఆస్పత్రిలో చికిత్స కొరకు సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు చొరవ తీసుకొని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ“2,000 00/రెండు లక్షల రూపాయలను మంజూరు చేయించారు. దానికి సంబంధించిన ఎల్.ఓ.సి లెటర్ ఆఫ్ క్రెడిట్ ను పేషెంట్ కుటుంబ సభ్యులకు ఈరోజు కాగజ్నగర్ పట్టణంలోని సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు తన నివాసంలో అందజేశారు.

## బాధిత కుటుంబాన్ని నిత్యవసర వస్తువులతో ఆదుకున్న 12వార్డు కాంగ్రెస్ నాయకులు లావుడ్యా లాలూ నాయక్

ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయం 5 వేలు నగదు అందజేత

**ఖానాపూర్ మార్చి 15 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణంలోని సుభాష్నగర్ కాలనికి చెందిన ఆకుల ఉమ నివాసంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి ఇంట్లో ఉన్న సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది. ఆకుల ఉమ కు ఇటీవల ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో కొత్త ఇంటి నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో పక్కనే ఉన్న పెంకుటింట్లో తాత్కాలికంగా నివాసం ఉంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బొజ్జొ పటేల్ అదే రోజు ఆకుల ఉమ కుటుంబానికి తక్షణ సహాయం కోసం 5వెల రూపాయల నగదు అందించారు ఆదివారం 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు లావుద్యా లాలూ నాయక్ వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారికి బియ్యం, దుప్పట్లు ఇతర నిత్యావసర వస్తువులను అందజేసి ఆర్థికంగా నైతికంగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, 12వ వార్డు ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు షబ్బీర్ పాషా, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లేపు రవి, శ్రీకాంత్, దాసరి నర్సయ్య, కాలనీ వాసులు సాయి కుమార్, దారంగుల శేఖర్, రైస్ ఖాన్ మునవర్ తదితరులు పాల్గొన్నారు.



